# విషాదాంత జీవితం

రచన:
శ్రీ. హెచ్. సోమలింగం.

అప్పుడే గోడనున్న గడియారం అయిదు కొట్టింది. అది సంధ్యాసమయం. ఆకాశంలో నీలిమబ్బులు తేలియాడుతున్నయ్. దూరానవున్న పశ్చిమదిశ కొండల్లోకి కర్మసాక్షి కృంగిపోతున్నాడు. అందమైన కొంగల బారు, ఆకాశాన బారులుతీరి ఎగిరిపోతున్నాయి...

ఆ సాయంకాలపు చల్లగాలికి కిటికీవద్ద కూర్చుని, ఈ దృశ్యాన్ని చూస్తున్న మధు, నిశ్శబ్దంగా లేచాడు. క్రాపు సరిచూసుకున్నాడు. అది చెదరిపోయి వుంది... గత వారంరోజులనుండి అతను యెందుకో ముభావంగా వున్నాడు......బహుశా, సరోజ జ్ఞాపకానికి వచ్చిందేమో!...

కూర్చున్నచోటునుండి లేచి, స్టాండు అద్దం ముందుకు వెళ్ళాడు...

"తన సరోజ తనను ఏకాకినిచేసి వెళ్ళిపోయింది. తన జీవితభాగస్వామినియైన సరోజ లేని నా జీవితం యెండిన మోడయింది. వసంతలక్ష్మిలా ఈ అద్దంముందు అలంకరించుకొని, రోజూ యెదురైన సరోజ నేడు కరువైంది. "ఎవరినైతే తల్లితండ్రుల నెదిరించి ప్రేమించిన ప్రేయసిని పొందానో, అదే నేడు కరువైంది. ఆమె లేని, నా జీవితంలో నేను సాధించేదేమిటి? ... ఏమీ లేదు, ... లేదు......అని గొణుక్కుంటూ పిచ్చిగా అద్దంలోకి చూసాడు...

"ఎదురుగా అద్దంలో తన ప్రతిబింబం నవ్వుతూ కనిపించింది. ఆ నవ్వు శూలంపోటులా తనగుండెకు తగిలినట్లు అయింది...

"పిచ్చివాడా!...నీ సరూ లేకపోయినా, నీవు నీ జీవితంలో సాధించేది చాలావుంది. జీవితంలో మానవునికి కావలసింది ఆనందం; సౌఖ్యం. జీవితంలో ఆనందాన్ని అనుభవించాలే గాని, అది ఇదిమిద్దమని, మాటలతో చెప్పగలమా!..." అటుచూడు, నీ సన్నిహితుని భార్య చనిపోయి సంవత్సరమైనా కాలేదు, మళ్ళీ పెళ్ళి చేసుకొని, యెటువంటి ఆనందాన్ని అనుభవిస్తున్నాడో చూసావా! లే...పిచ్చివాడా!...నీ జీవితంలో ముందడుగే కాని, వెనుకడుగు వెయ్యకు. జీవితాన్ని ప్రేమించి, మృత్యువును ద్వేషించి, అనిర్వచనీయమైన ఆనందాన్ని తనివితీరా అనుభవించు! అని బింబం మాయమయింది...

"శ్రద్ధగ వింటున్న మధు తలెత్తి అద్దంలోకి చూసాడు. అద్దంలో వున్నది, తనరూపమే. కుర్చీలో నుండి, చేతులు వెనక్కి విరచి, వికటంగా, విషాదంగా ఒక్కనవ్వు నవ్వాడు. ఆ నవ్వుకు ఆహాలంతా ప్రతిధ్వనించింది. మిత్రుని చూడ్డానికి రూముకువచ్చిన శేషు ఆ నవ్వుకు అదరిపోయి ద్వారాన్ని గట్టిగా పట్టుకున్నాడు...

* * *

మధూ!...ఎందుకీ జీవితాన్ని వృధాగా పాడుచేసుకుంటావు. ఎండి, మోడైన నీ జీవితాన్ని సరిదిద్దుకో. ఇలా ఎన్నాళ్ళ పిచ్చివాడిలా వుంటావు. చూడు! నీవు ఇలావుంటే అవతల ఆఫీసుపని యెంత కుంటుపడుతున్నదో చూడు. ఇకముందుకూడ మేనేజరు నుంచి మాటవచ్చేటట్లు వుంది. నీ శ్రేయస్సుకోరేవాడిని; మిత్రునిగా చెపుతున్నాను. "జరిగిన విషయాలు మరచిపోయి, ఎప్పటిలా, హుషారుగా, ఆనందంగా వుండాలి. సరూలాంటి మరొక స్త్రీని వివాహం చేసుకో. నీవు ఇలా వుంటే నాకేం నచ్చలేదు" అని అన్నాడు శ్రీను...

"మధు మౌనంగా తలెత్తిచూసాడు. ఆ చూపుల్లో జీవంలేదు. కళలేదు. ఇక నా జీవితం అంతా శూన్యం అనేటట్లున్నాయి ఆ చూపులు—

"మొహంలో విచారరేఖలు క్రమ్ముకున్నాయి. శేషూ! నా గతచరిత్ర వింటే ఆశ్చర్యపడతావు. ఇంతటివాడివా" అని అనుకుంటావు విను చెపుతున్నాను...

* * *

"అవి నేను ఇంటర్ చదివే రోజులు. మా కాలేజీలోనే సరోజ అనే అమ్మాయికూడ చదువుతూండేది. 'ఒకసారి మాపూర్లో జరిగిన ఒకరి పెండ్లి సందర్భంలో సరోజతో నాకు పరిచయమయింది.' అందంలో ఆమెకు ఆమే సాటి. ఆమె యెపుడూ కులాసాగా నవ్వుతూ, యెదుటివారినికూడ నవ్విస్తుండేది. అందమైన ఆమె అధరాలను చూస్తుంటే అమృతాన్ని గ్రోలాలనిపిస్తుంది. మీనాల్లాంటి ఆమె కళ్ళను మిలమిల్లాడిస్తుంటే చూడాలనిపిస్తుంది కొనదేరిన ముక్కు, యెపుడూ నవ్వుతుంటే, అందంగా మెరిసే ఆమె పలువరుస చూస్తుంటే, నాలో

నాకే యేదో అనుభూతి కలిగేది. అప్పటినుండి, ఆమె నా హృదయాన్ని దోచుకొని, నా హృదయంలో ఒక స్థిరమైన స్థానాన్ని కల్పించుకొంది. బంధువుల పెళ్ళి అయిపోగానే, మరలి నేను కాలేజీకి, వాల్తేరు వెళ్ళిపోయాను. అప్పటినుండి రోజూ నాకు కాలేజీకి వెళ్ళినపుడల్లా కనిపిస్తుండేది. రోజూ ఆమెను పలకరించేవాడిని; నేను యెక్కడకు వెళ్తే, ఆమెకూడ అక్కడకు నాతో వచ్చేది. ప్రశాంతంగా వున్న కొండగుట్టలమీద కూర్చున్నపుడు నాకు అనిపించేది. "నా ప్రేమను ఎలా వ్యక్తంచేసేది" అని మనసు చీకాకు పడినపుడు రూముకు పోయేవాడిని...

ఆరోజు ఆదివారం. కాలేజి శెలవుదినం. సరూ, నేను లైటుహౌసు చూడ్డానికి కొండమీదకు వెళ్లాము. కొండమీద అందమైన లైటుహౌసు బంగళా. దానిమీదనుండి చుట్టూ చూశాము. దిగువ బ్రహ్మాండమయిన సముద్రం కెరటాలు హోరుమని ఉవ్వెత్తున లేస్తున్నాయి. అక్కడే వున్న ఒకరాయిమీద కూర్చున్నాము. సరోజ యెటో చూస్తోంది...

"సరూ! చూశావా!...ఆకాశం యెంత ప్రశాంతంగా, నీలిరంగులో వుందో. ఈ యెత్తైన కొండమీద, రివ్వున వీచే చల్లటిగాలిలో కాస్సేపు కూర్చుంటే మనసు హాయిగా వుండి, మనజీవితాన్నే మరచిపోతాం గదా!" అని అన్నాను.

"సరూ, అవుననట్లు తలూపింది. క్రిందనున్న సముద్రంలోకి చిన్నచిన్న రాళ్ళను విసురుతోంది. ఏదో చెప్పాలని ప్రయత్నిస్తూ చెప్పలేక మొహం త్రిప్పుకోవడం గమనించాను. నేనే కల్పించుకొని, సరూ! నిన్ను మనసారా ప్రేమించాను. ఈ విషయం నీకు యెపుడో చెప్పాలని అనుకొన్నాను. చెప్పు...సరూ!... నేనంటే నీకిష్టమేనా? అని ఆమె రెండుచేతులను నాచేతిలోకి తీసుకున్నాను. ఆమె తిరిగి నావైపు చూసింది"...

"ఆమెవైపు పరీక్షగా చూశాను. ఆమె బుగ్గలు ఎరుపెక్కాయి. నావైపు చూడలేక సిగ్గుతో మొహం దించుకుంది ఆమెను నా హృదయానికి గాఢంగా హత్తుకున్నాను. ఆ రెండుక్షణాలు, ఆమెతో ఆనందలోకాల్లో విహరించాను.

"ఇది జరిగి కొద్దిరోజులు పోయినతరువాత సరోజ ఉత్తరం వ్రాసి పంపించింది. ఆ ఉత్తరం చూశాను. "ఆమె తల్లితండ్రులు ఆమెకు పెళ్ళిసంబంధం నిశ్చయించారని, పెళ్ళికొడుకు బి. ఏ. చదివి ఉద్యోగం చేస్తున్నాడని, ఈ పెళ్ళి నాకిష్టంలేదని వ్రాసింది.' తల్లితండ్రులను ఒప్పించడం కష్టమని, చాలా చిక్కుపరిస్థితిలో వున్నానని, నా సలహా కావాలని వ్రాసింది'

"నేను ఆ ఉత్తరాన్ని చూసి, దీర్ఘంగా ఆలోచించాను. ఆ మర్నాడు, ఆమెను నాతో వచ్చెయ్యమ. చెప్పాను. ఆమె సరేనంది. "ఒకనాడు అర్ధరాత్రి ఆమె నారూముకు వచ్చింది." ఆమెను చూడగానే ఆశ్చర్యపోయాను. నిజంగా ఆమె వస్తుందని కలలోకూడ అనుకోలేదు. ఇక నా ఆనందం వర్ణనాతీతం. నాకు శెలవులు కాబట్టి నాదగ్గరున్న కొద్దిపాటి డబ్బుతో ఆరాత్రే ఆమెను తీసుకొని విజయనగరం వెళ్లిపోయాను." అక్కడ ఊర్లో సగోజ కనబడకపోగ, పుకార్లు ప్రారంభమయ్యాయి. చేసేదిలేక ఆమె తల్లితండ్రులు వూరుకొన్నారు. తరువాత ఆమెను రిజిష్టరీమారేజి చేసుకున్నాను...

"అక్కడ నా ఉనికిని తెలుసుకొన్న మా నాన్నగారు చీవాట్లువేస్తూ ఉత్తరం వ్రాశారు. దానికి నేను సమాధానం యివ్వలేదు. శెలవులుకూడ అయిపోయాయి. అయిన, నాలుగైదురోజులలో రిజల్ట్సుకూడ వచ్చేశాయి పరీక్షలలో సరూ, నేనుకూడ ఉత్తీర్ణులెయ్యాము. ఇక మా ఆనందం చెప్పనలవికాదు. ఇంత ఆనందంలోకూడ తెచ్చినడబ్బు అయిపోయినట్లు స్ఫురించింది. ఇక మా ఆనందం కాస్తా ఇగిరిపోయింది. ఏం చెయ్యడానికి తోచలేదు. ఇక నేను ఉద్యోగం చెయ్యడమే గత్యంతరం. ఆ సంగతి సరూతోకూడ చెప్పాను తనుకూడ ఉద్యోగం చేస్తానని చెప్పింది. 'సరేనని' అన్నాను. వెంటనే ఉద్యోగానికి అప్లయి చేశాము. రెండువారాల తరువాత మా ఇద్దరికి ఆర్డర్లువచ్చాయి." ఆ రెండోరోజు రాజమండ్రి వెళ్ళిపోయాము...

"అక్కడ, రాజమండ్రిలో మంచి ఇల్లుచూసుకొని, కాపురంపెట్టాము. మారోజులు ఆనందంగా దొర్లిపోతున్నాయి." కాని, సరులో రానురాను మార్పు కనిపిస్తుండేది. నీర్సంగా, బలహీనంగా యున్నట్లు కన్పించేది. నాకు ఆందోళన కలిగి, ఏం! ఒంట్లో బాగులేదా? అని

ఒకసారి అడిగాను. "బాగానే యుందని, సమాధానం యిచ్చింది. కాని, నాకు ఆమెలో రోజూ, రాత్రివేళ జ్వరం వస్తున్నసంగతి చెప్పేదికాదు. అపుడపుడు దగ్గు హెచ్చుగా వస్తుండేది. దగ్గుతుంటే వంకర్లు చుట్టుకు పోయేది. నాకు భయం, ఆందోళన ఒక్కసారె కలిగాయి...

"ఆమర్నాడు డాక్టరుగారికి చూపించాను. ఆయన పరీక్షించి 'క్షయ' అని చెప్పారు." ఆ మాటతో నా గుండెల్లో వెయ్యిపిడుగులు పడినట్లయింది. సరియైన 'ట్రీట్‌మెంటు' చేస్తానని, జాగ్రత్తగా యుండమని చెప్పి, చీటివ్రాసియిచ్చి వెళ్ళిపోయారు. డాక్టరుగారి వెనకాలే గుమ్మంవరకు వెళ్ళి సాగనంపాను. తిరిగివచ్చి సరుని చూశాను. 'పాలిపోయిన మొహంలో లోతైన కళ్ళతో, జీవంలేని శవంలా మంచానికి అంటుకుపోయి వుంది. నాకు దుఃఖం ఆగిందికాదు. 'సరూ...అని మంచంమీద పడి రోదించాను.' డాక్టరు రోజూ వచ్చి మందిచ్చి వెళుతున్నారు. కాని, బాగుపడే సూచనలు కనిపించలేదు. అంతకు కొద్దిరోజులు ముందుగనే, శెలవు కాన్సలుచేసి, సరూ, ఉద్యోగానికి, రాజీనామా యిచ్చాను...

"ఎప్పటిలాగునే, ఆరోజుకూడ డాక్టరుగారుకూడ వచ్చి, యింజక్షను యిచ్చి, ముఖకవళికలు గమనిస్తున్నారు. కొంతసేపటికి, వున్నట్టుండి, నావైపు చూశారు. 'ఎలా వుంది' అని అందోళనగా అడిగాను...


'శ్రీ బాలసుబ్రమణ్యం'

## పంపులు - మోటార్లు

శ్రేష్ఠమైన లోహాలతో, పనితనంలో అనుభవంగల నిపుణులచే తయారుచేస్తున్నాము.

: విశేషాంశాలు :

* స్వల్ప విద్యుచ్ఛక్తితో అధికంగా మంచినీళ్లు.
* ఎక్కువకాలం మన్నికకు నమ్మకమైనవి.
* నిశ్శబ్దంగా పరుగు.
* శ్రేష్ఠమైన తయారి.
* ఖర్చులో తక్కువ.



మా సామాను గ్యారంటి గలవి. ....

B M F మోటారులనే ఉపయోగించి అధికమైన లాభం పొందండి.

తయారు చేయువారు:—

బాలసుబ్రమణ్య ఫౌండరీ.,
పటేల్‌రోడ్ (Phone No. 4313) కోయంబత్తూరు.

ఆంధ్రప్రదేశ్ ఏజెంట్లు:—

అసోసియేటెడ్ ట్రేడర్స్ (దక్కన్) రాష్ట్రపతిరోడ్, సికిందరాబాద్ (దక్కన్)

"ఆయన పెదవివిరిచి, విచారంగా, 'ముదిరిపోయింది' అని చెప్పారు"...

"నాలో దుఃఖం ఉవ్వెత్తున పొంగింది. డాక్టరుగారి రెండు చేతులు పట్టుకొని, 'డాక్టరుగారూ!... నా సరూని ఎలాగైనా బ్రతికించండి. ఎంత డబ్బయినాసరే; ఆఖరుకు నా సర్వస్వాన్నంతా ధారపోస్తాను. ఎలాగైనా నా సరూని బ్రతికించండి అని డాక్టరుగారి రెండు చేతులు పట్టుకున్నాను.' నా కన్నీటిబిందువులు రాలి ఆయనచేతిపై పడ్డాయి. ఆయనవంక జాలిగా చూసాను.

"ఆయన విచారవదనంతో, 'చూడు బాబూ!... అలా విచారిస్తే ఏం లాభం? చెయ్యవలసినదంతా. నా శాయశక్తులా ప్రయత్నించాను. కాని లాభం లేక పోయింది.' పుట్టిన ప్రతిప్రాణి, చావక తప్పదుగదా!... అని నన్ను ఓదార్చి వెళ్ళిపోయారు...

* * *

"అదే ఆఖరురోజు. నా ఆశాజ్యోతిని బలిగొన్న రోజు. ఆరాత్రి నాకు నిద్రలేదు. అది అమావాస్య. ఆ కాళరాత్రి చీకటి నలుదిక్కులా కమ్ముకుంది"...

"మెల్లగా సరుని చూశాను. ఆమె నావైపు చూసింది. ఏదో చెప్పాలని పెదవి విప్పింది. కాని పెదవి దాటి మాట రాలేదు. 'మూగవోయిన ఆమెకన్నులు ఏవో సంజ్ఞలు చేసినయ్.' జీవంలేని, ఆమె పాలిపోయిన మొహంలో ఏవో విషాదచ్ఛాయలు అలుముకున్నయ్."

"అలా చూస్తూ ఆమె మంచంవద్దే కూర్చున్నాను. 'జాము రాత్రయింది. నిశ్శబ్దంగా కిటికీలోంచి బైట వాతావరణం చూశాను... దూరానవున్న చెట్టుమీద గుడ్లగూబ భయంకరంగా అరచింది."

"ఆ నిశ్శబ్దంలో చిన్నదగ్గు వినిపించింది. తిరిగి చూశాను. నాకు భయం కలిగించాయి, సరూ చూపులు. 'ఉచ్ఛ్వాస, నిశ్వాసాలు బరువుగా వదులుతోంది. జాలిగా మూగవోయిన కళ్ళతో నావైపు చూసింది.' కాని, ఆపుకోలేని దగ్గువచ్చింది; 'అంతే' ఆమె ప్రాణవాయువులు అనంతవాయువుల్లో కలసిపోయాయి."

అని చెప్పడం ముగించాడు మధు. 'అతని కళ్లనుండి అశ్రువులు జలజలా రాలాయి.'

"ఎవరికోసం కన్న తల్లితండ్రుల్నీ, బంధువులనూ యెదిరించి ప్రేమించిన ప్రేయసిని పెళ్ళిచేసుకున్నానో, 'ఆమే నాకు దూరమయింది. ఆమెలేని జీవితం ఎందుకు? ఎండి, మోడైన నా జీవితంలో ఇక ఆనందంలేదు; మిగిలిన శేషజీవితం ఇలా అంతమయి పోనీ!... అని శేషువైపు చూశాడు.

"అతని జీవితగాథనంతా విన్న శేషు కళ్ళనుండి అశ్రుబిందువులు రాలాయి. 'మధూ!... విచారించకు. జరిగినదేదో జరిగిపోయింది. జరిగిపోయిన విషయాలు మననంచేసుకొని, నీ జీవితాన్ని పాడుచేసుకోకు' అని అన్నాడు!"

"శేషూ !...చిన్న ఉపకారం చేసిపెడతావా ?... చూడు!... నేను రాజీనామా వ్రాశాను. అది మన ఆఫీసరుకు అందజెయ్యి. అదే నాకు పదివేలు అని, డ్రాయరులోనుంచి అంతకుముందు వ్రాసివుంచిన ఉత్తరాన్ని తీసియిచ్చాడు."

"శేషు, ఆ ఉత్తరాన్ని చూసి నిర్ఘాంతపోయాడు. 'ఏమిటి, మధూ!...నీకు రాజీనామా యివ్వవలసిన పనేముంది' అని ఇంకా యేదో అనబోయాడు."

"మధు, దీనంగా; శేషూ ! ... నా ప్రయత్నానికి ఆటంకం కల్గించకు. వెళ్ళు ... తీసుకువెళ్ళు ... అని అన్నాడు."

"... శేషు భారంగా నిట్టూర్చి, అక్కడనుండి వెళ్ళిపోయాడు."

* * *

"కాలచక్రంలో కొన్నివారాలు గడచిపోయాయి. శేషు ఆఫీసులో ముఖ్యమైన కాగితాలు చూస్తున్నాడు. 'పోష్టు సార్' అన్నమాట విన్పించింది. తలెత్తి చూశాడు. పోష్టుమాన్ ఒక కవరుయిచ్చి వెళ్ళిపోయాడు. చూస్తున్న కాగితాలను ప్రక్కకుపెట్టి ఆ కవరు చించి చూశాడు. అందులో రెండే రెండు ముక్కలు...అందులో ఇలా వుంది...

"ప్రియమైన శేషూ,

" నా సరూ వెళ్ళినచోటికే, నేనూ వెళ్ళిపోతున్నాను."

అభాగ్యుడు,
నీ మధు.

అని వుంది.

"శేషు ఆ ఉత్తరం చదివాడు. రెండు కన్నీటిబొట్లు ఆ ఉత్తరంమీద వ్రాలాయి. 'ప్చ్!...పాపం!...అభాగ్యుడు. మనసు చెదరిపోయింది. అతని నిండుజీవితం చివరకు ఇలా విషాదాంతమయింది' అని కనుకొలకుల్లో నిండిన కన్నీటిని తుడుచుకున్నాడు.